06ATP27_06ATP27.qxd 22-05-2025 AM 12:10 Page 1



## మడకశిర మున్సిపల్ ఆపద్ధర్మ చైర్‌పర్సన్ గా వెంకట లక్ష్మమ్మ బాధ్యతల స్వీకరణ..!

మడకశిర టౌన్ మే 21 ప్రభాతవార్త



ఆపధర్మ చైర్పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకట లక్ష్మమ్మ

మడకశిర నగర పంచాయతీ మున్సిపల్ ఆపధర్మ చైర్ పర్సన్‌గా వెంకట లక్ష్మమ్మ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. మడకశిర మున్సిపల్ కార్యాలయం లోని చైర్మన్ ఛాంబర్ లో బాధ్యతల స్వీకరణ కార్యక్రమం అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ స్థానిక ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు కౌన్సిలర్లు ,టిడిపి నాయకుల కోలాహలం మధ్య జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపల్ చైర్పర్సన్‌గా లక్ష్మీనరసమ్మ విధులు నిర్వర్తించారు. పోయిన వారంలో జరిగిన అవిశ్వాస తీర్మానంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసింది. మడకశిర మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంలో వైసిపి చైర్పర్సన్ లక్ష్మీనరసమ్మను ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సమక్షంలో టిడిపి కౌన్సిలర్లతోపాటు మరికొంతమంది కౌన్సిలర్లు చైర్పర్సన్ లక్ష్మీనరసమ్మను గద్దె దించారు. మరి కొద్ది రోజులలోనే మున్సిపల్ చైర్మన్ గా నరసింహారాజు పదవి బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈసందర్భంగా ఆపధర్మ మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ మడకశిర మున్సిపల్ నగర పంచాయతీని అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నాయకుడు నారాలోకేష్,టీటీడీబోర్డుమెంబర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన వెంకట లక్ష్మమ్మకు కౌన్సిలర్లు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానిస్తూ కౌన్సిలర్లు ఆప ధర్మ చైర్మన్ కు కలిసి మిఠాయిలు తినిపించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నరసింహారాజు, సుభద్ర నాగేంద్ర, ఉమాశంకర్ శ్రీనివాసులు, హనుమంతు, సీనప్ప,మేఘన రమేష్, బలరాం, విక్రమ్ తదితరకౌన్సిలర్లు, మాజీ వైస్‌చైర్మన్ నాగరాజు,మున్సిపల్ కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు, కార్యదర్శి పుల్లయ్య చౌదరి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరంగ యాత్ర విజయవంతం

అగళి, మే 21 ప్రభాతవార్త



నినాదాలు చేస్తున్న కూటమి సభ్యులు

ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్ ఉగ్రమూఖలను భారత సైన్యం తుదముట్టించింది. సైనికులకు సంఘీభావంగా దేశ వ్యాప్తంగా ఆపరేషన్ సింధూర్‌పై తిరంగయాత్ర జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అగళిలో తెలుగుదేశం , బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తిరంగ యాత్రను విజయవంతం చేశారు. ముందుగా శంకరేశ్వర స్వామి దేవస్థానం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్ సింధూర్ తిరంగ యాత్రపై అగళి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్‌తో జరిగిన పోరాటంలో వీర మరణం చెందిన మురళీనాయక్‌కు నివాళులు అర్పించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడని మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు అన్నారు. దేశంలో మనం ప్రశాంతంగా నిద్ర పోతున్నామంటే సరిహద్దులో మన సైనికులు ఎండనక, వాననక, రాత్రనక పగలనక పహ్రారా కాస్తూ పాకిస్తాన్ ఉగ్రమూఖలపై, సైన్యంపై మెరుపుదాడి చేసి ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేశారని, సైనికులకు మద్దతుగా ఈ తిరంగ యాత్ర నిర్వహించారు. భారత్‌మాతాకు జై, జైహింద్, జై హిందుస్తాన్, త్రివిద దళాలకు సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చ, రాయలసీమ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కుమారస్వామి, జనసేన కన్వీనర్ భానుప్రకాష్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, బిజెపి మండల అధ్యక్షురాలు విక్టోరియా, దొడ్డ రంగేగౌడ్, లక్ష్మీనారాయణ, రఘురామ్, గిరీష్, జయరామ్, రమేష్, మంజునాథ్, భద్రప్ప, అగళి బస్టాండ్ ప్రాంతంలో త్రివర్ణ జండాను పట్టుకుని మానవ హారం ఏర్పరచి తిరంగ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవహారంగా ఏర్పాడి తమ ప్రాణాలను ఫణంగా పెట్టి తమ ప్రాణాలను అర్పించి పాకిస్తాన్‌పై విజయం సాధించిన ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని పేరు పెట్టారని, సైనికులకు తమ మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని వారు ఈ సందర్భంగా సైనికుల సేవలను కొనియాడారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

బత్తలపల్లి, మే 21 ప్రభాతవార్త



ఎంపీడీవో కార్యాలయంలో యోగా చేస్తున్న అధికారులు

ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన మానసిక శారీరక ప్రశాంతత కలుగుతుందని ఎంపీడీవో నరసింహనాయుడు పేర్కొన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పర్యవేక్షణలో యోగా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వలన మనిషిలో అనేక లాభాలు కలుగుతాయన్నారు. మానసిక, శారీరక ప్రశాంతత కలిగి రోజంతా ఉత్సాహంగా గడపవచ్చునన్నారు. జూన్ 21 వ తేదీ వరకు ప్రతిరోజు యోగాసనాలు సిబ్బంది తో కలసి చేయనున్నట్లు తెలిపారు. యోగా కార్యక్రమంలో పరిపాలన అధికారి జి.శ్రీనివాసులు, ఏపీవో ఆదెప్ప, కార్యాలయ సిబ్బంది, టి.ఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గృహనిర్మాణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక వాహనాల తనిఖీ సేఫ్టీ పాటించాలని ఎస్సై సోమశేఖర్ సూచన

బత్తలపల్లి, మే 21 ప్రభాతవార్త



ఇసుక టిప్పర్‌లను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఇసుకను తరలించే సమయంలో వాహనదారులు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై సోమశేఖర్ సూచించారు. బుధవారం బత్తలపల్లి బైపాస్ వద్ద ఎస్సై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇసుక రవాణా చేస్తున్న పలు వాహనాలను నిలిపి, వాటికి సంబంధించిన అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఇసుక వాహనదారులకు కీలక సూచనలు చేశారు. ఇసుకను తరలించేటప్పుడు తప్పనిసరిగా దానిపై టార్పాలిన్ కప్పుకోవాలని ఆదేశించారు. అలా చేయని పక్షంలో, వెనుక వస్తున్న వాహనదారుల కళ్ళలో ఇసుక పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో ఎవరైనా ఇసుకను తరలించేటప్పుడు భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానా విధిస్తామని ఎస్సై సోమశేఖర్ హెచ్చరించారు. రహదారి భద్రతకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## పీఎంకేవీవై ఆద్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ...!

ధర్మవరం, మే 21(ప్రభాతవార్త)




పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు ఫైల్ ఫోటో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో స్కిల్ హబ్ ను ఏర్పాటుచేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ సురేశ్ బాబు బుధవారం తెలిపారు. ఇందులో జూన్ 1వతేదీ నుంచి మిస్ డేటా అనాలిస్ట్ ఫైనాన్సియల్ సర్వీస్ కోర్సు ను ప్రారంబించడం జరుగుతుందన్నారు. ఇందుకు పదవతరగతి, ఇంటర్,డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఆసక్తి కల్గిన యువతీ యువకులు నమోద చేసుకోవాలన్నారు. వివరాలకు 9182288465 నెంబర్లకు లేదా ప్రభుత్వపాలిటెక్నిక్లలో సంప్రదించాలని కోరారు.శిక్షణ అనంతరం వీరికి ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ప్లంబర్స్ రిలే దీక్షలు...!



రిలేదీక్షల్లో పాల్గొన్న ప్లంబర్స్ కార్మికసంఘం, ఏఐటీయూసీ నాయకులు

ధర్మవరం, మే 21(ప్రభాతవార్త)

ధర్మవరంలోని 650లో అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని ప్లంబర్స్, కార్మికసంఘం, ఏఐటీయూసీ నాయకులు రెండవ రోజు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మధు మాట్లాడుతూ... గత రెండు నెలలుగా పట్టణంలోని 650.2లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వీటిని విచారణ చేపట్టాలని ఉద్యమాలు చేపట్టామ న్నారు. అవినీతి అక్రమాలపై ఏఒక్కఅదికారి పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కార్మికులను మాత్రం ప్రభుత్వంఅధికారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిసు న్నారన్నారు. దొంగపట్టాలను రద్దు చేసి అర్హులైన ప్లంబర్స్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోకపోతే రాబోవు కాలంలో అదికారుల్ని రోడ్డుమీదకు తీసుకువచ్చేవిధంగా సీపీఐగా ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరంగా చేస్తామని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తి దారులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింకాచలపతి, సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ కార్మికసంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్ కార్మికసంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, చేనేత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, తాజుద్దీన్, సురేంద్ర, మసూద్, చిన్న, నాగేంద్ర, శ్రీనివాసులు, మహిళా సమాఖ్య నాయకురాలు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ పాల్గొన్నారు.

## వైఎస్సార్ బ్రతికి ఉంటే సీమలో ప్రాజెక్టులన్నీ పూర్తి అయ్యేవి

-రైతాంగానికి నష్టం జరుగుతుందని తెలిసినా హంద్రీనీవాకు లైనింగ్ చేస్తున్నారు -వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆకుతోటపల్లి నారాయణరెడ్డి

ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఆకుతోటపల్లి నారాయణరెడ్డి

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి బ్రతికి ఉండి ఉంటే రాయలసీమలోని ప్రాజెక్టులన్నీ పూర్తి అయ్యేవని ప్రజలు అనుకొంటున్నారని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిటీ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆకుతోటపల్లి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. హంద్రీనీవా విషయమై అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు సవాళ్లు విసురుకొంటున్నారని ఏ ప్రభుత్వంలో ఎవరేమి చేశారనే విషయమై ఒక చక్కటి వేదికలో అర్థవంతమైన చర్చ జరిగి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును దివంగత ఎన్టీఆర్ ప్రారంభించగా ఆతరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు విస్మరించారన్నారు. వైఎస్సార్ సీఎం అయిన తరువాత హంద్రనీవాకు నీళ్ల తీసుకొచ్చి పీఏబీఆర్‌కు కూడా నీళ్ల ఇవ్వాలని ఆలోచించి ప్రాజెక్టును చేపట్టారన్నారు. హంద్రీనీవాకు వైఎసా ్సర్‌సీపీ ప్రభుత్వం ఏమీ చేయలేదని కూటమి నాయకులు చెబుతున్నారని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 2 సంవత్సరాలు కరోనాతో అంతా స్తంభించిపోయిన సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని విమర్శించే టీడీపీవారు మీ ప్రభుత్వంలో మీరేం చేశారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. హంద్రీనీవా లైనింగ్ పనులవల్ల రైతాంగానికి నష్టం జరుగుతుందని అందరూ చెబుతున్నా, కూటమి ఎమ్మెల్యేలు సైతం వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా లైనింగ్ చేయిస్తోంద న్నారు. ఈవిషయమై మేధావులు, ప్రజాసంఘాలు, జలసాధనసమితి అందరి సమక్షంలో చర్చ జరుగాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు కుప్పంకు నీళ్ల తీసుకుపోవడంపై మాత్రమే దృష్టిపెట్టి రైతులగోడు పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. ఎవరైనాసరే వైఎస్సార్‌లా మంచిచేసి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. రాజధాని అమరావతికు ఖర్చు పెట్టే వేల కోట్లలో కొంత డబ్బును హంద్రీనీవాకు ఖర్చుపెడితే పెడింగ్ పనులన్నీ పూర్తి అయి ఆయకట్టుకు సాగునీరు అంది ఉమ్మడి అనంతపురం జిల్లాలో వ్యవసాయం బాగుపడుతుందని ఆకుతోటపల్లి నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు.

## రోడ్డు ప్రమాదంలో అటెండర్ మహమ్మద్ భాషా మృతి



ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్ నరేష్ కుమార్ ఎస్సై నాగ స్వామి



మహమ్మద్ భాష (ఫైల్‌ఫోటో)

వజ్రకరూరు, మే 21 ప్రభాతవార్త

వజ్రకరూరు తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ భాష(28) బుధవారం సాయంత్రం విధులు ముగించుకొని కార్యాలయం నుండి బైక్ పై గుంతకల్ పట్టణానికి తిరిగి వెళ్తుండగా మండలంలోని కమలపాడు బస్టాండ్ సమీపంలో గూడ్స్ ఆటో, బైక్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై నాగ స్వామి తెలిపిన వివరాల మేరకు మృతుడు వజ్రకర నుండి గుంతకల్లు కు బయలుదేరాడు. గుంతకల్లు నుండి ఉరవకొండ పట్టణానికి సరుకులతో ఆటో వెళ్తోంది కమలపాడు వద్ద రెండు ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో బైక్ ప్రయాణిస్తున్న మృతుడు బైక్ మీద నుండి ఎగిరిపడి అక్కడికక్కడ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భర్త పనిచేసే కార్యాలయం ముందు భార్య ధర్నా..!

-ఇస్తానని చెప్పిన పరిహారం ఇవ్వాలని డిమాండ్

ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త



జీబీసీ కార్యాలయం ముందు కుటుంబ సభ్యులతోపాటు బైటాయించి ఆందోళన చేస్తున్న మహిళ సరళ

తనతో జీవితం వద్దనుకున్నపుడు తన జీవనోపాధికి ఇస్తానన్న పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ తన భర్త జగదీష్ పనిచేసే కార్యాలయం ముందు భార్య సరళ తన కుటుంబ సభ్యులతోపాటు ధర్నా నిర్వహించిన ఘటన ఉరవకొండ పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లోని జీబీసీ కార్యాలయంవద్ద బుధవారం చోటు చేసుకుంది.





విలేఖరులతో మాట్లాడుతున్న మహిళ సరళ, మహిళ భర్త జగదీష్

వివరాల్లోకి వెళితే...ఇరిగేషన్ శాఖలో (జీబీసీ) సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసే పాల్తూరు గ్రామానికి చెందిన జగదీష్ తన మొదటి భార్య చనిపోయిన తరువాత ఉరవకొండ కు చెందిన సరళ అనే మహిళను 11 సంవత్సరాల క్రితం వివాహం చేసుకోగా వారికి పిల్లలు లేరని సమాచారం. అయితే వారి మధ్య అభిప్రాయ బేధాలతో గడిచిన కొన్ని నెలలుగా భార్యా భర్తలు విడిపోయి వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం తన కుటుంబ సభ్యులతోపాటు స్థానిక జీబీసీ కార్యాలయం వద్దకు వచ్చిన రెండో భార్యసరళ తనకు పెద్దమనుషులసమక్షంలో ఇస్తానన్నపరిహారం అందించాలని డిమాండ్‌చేస్తూ కార్యాలయంముందు బైటాయించి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా సరళ మీడియాతో మాట్లాడుతూ తనను రోకలిబండతో కొడుతుండటంతో గతఏడాది సెప్టెంబర్22న ఇంటినుండి బయటకు వచ్చేశానని ఇదేఅదునుగాచేసుకొని తన భర్త తనపై నగలు ఎత్తుకెళ్లానని దొంగతనం మోపారన్నారు. పోలీస్ స్టేషన్‌లో కూడా పిర్యాదు చేసినా అది అబద్ధమని కేసు నమోదు కాలేదని తనతో ఉండటం ఇష్టంలేదని పెద్దమనుషులతో చెప్పి పరిహారం ఇస్తానని ఒప్పుకున్నాడని ఇప్పటివరకు ఇవ్వలేదని తాను ఏ ఆధారం లేకుండా తాను ఎలా బ్రతకాలని వాపోయారు. తనకు ఇస్తానన్న పరిహారం ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేసింది.

**కోర్టు ఎలా నిర్ణయిస్తే అలా నడుచుకుంటా :** భార్య చనిపోతే రెండో భార్యగా ఇదివరకే పెళ్లైన సరళను పెళ్లి చేసుకున్నానని పెళ్లైన 6 నెలలకు తనకు ఆవిషయం తెలిసిందని ఆమెభర్త, ఇరిగేషన్‌శాఖలో పనిచేసే సీనియర్ అసిస్టెంట్‌జగదీష్ మీడియాకుతెలిపారు. ఈక్రమంలోనే 2024 సెప్టెంబర్‌లో ఇంట్లోని 3 జతల బంగారు కమ్మలు, నగలను ఆమె చోరీ చేసి ఇంటినుండి తమ్ముడి ఇంటికి వెళ్లి పోయిందని ఆరోపించారు. ఎందుకు తిరిగి రాలేదంటే మీకు ధైర్యముంటే పోలీసులకు పిర్యాదు చేసుకోమన్నారని దీంతో పిర్యాదు చేశానన్నారు. 35లక్షలు పరిహారం అడిగారని కోర్టులో కేసు తేలిన తరువాత ఇస్తానని చెబితే అడ్వాన్స్ అయినా ఇవ్వమన్నా తాను ఇవ్వలేదని కోర్టులో ఏమి నిర్ణయమైతే అప్పుడే ఇస్తాననడంతో ఇదివరకే ఒకసారి ఆఫీస్‌కు వచ్చి దాడిచేసి కొట్టారని ఇప్పుడు ఇలా ఆందోళన చేస్తున్నారని వివరించారు.

## రాష్ట్రంలో ఎస్సీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

-విలేఖరుల సమావేశంలో దళిత ప్రజా సంఘాలు

ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

రాష్ట్రంలో ఎస్సీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీజీహెచ్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మధుప్రసాద్, ఎస్సీ జన సంఘ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు గుడిసి రాజేష్ తదితరులు మాట్లాడా రు. తిరుపతిలో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్‌ను కిడ్నాప్‌చేసి రెండు రోజులు చిత్రహింసలకు గురిచేసి కొట్టి మూత్రం తాగించడం అత్యంత హేయమైన చర్యని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో ఎస్సీ మాలలను మొత్తం గ్రామ బహిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు జేమ్స్‌పై దాడి జరిగిందని ఇలాంటి ఘనటలు పునరావృతం కాకుండా పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించడంతోపాటు బాధితుడు జేమ్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రభుత్వంలో కదలిక లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు చంద్రశేఖర్, ఆనంద్‌రాజు, ఓబయ్య, ముష్టూరు ఎర్రిస్వామి, లాలుప్రసాద్, శ్రీరాములు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి సప్లిమెంటరీ ఇంగ్లీష్ పరీక్షకు 133 మంది గైర్హాజరు

-296 మందికిగాను కేవలం 163 మంది విద్యార్థులు మాత్రమే హాజరు

ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త

10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 133 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఐదు పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 296 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా కేవలం 163 మంది మాత్రమే హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంల్లో 64 మందికిగాను 33 మాత్రమే హాజరుకాగా 31 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 52 మందికిగాను 29 మంది హాజరుకాగా 23 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 45 మందికిగాను 27 మంది హాజరుకాగా 18 మంది గైర్హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల కేంద్రంలో 69 మందికిగాను 41 మంది హాజరుకాగా 28 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 66 మందికిగాను 33 మంది హాజరుకాగా 33 మంది గైర్హాజరయ్యారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా ఫళారం ఉమేష్

గుడిబండ మే 21 ప్రభాతవార్త



నియామక పత్రం అందుకుంటున్న ఉమేష్

భారతీయ జనతాపార్టీ గుడిబండ మండల అధ్యక్షుడి గా ఫళారం ఉమేష్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు.ఈ క్రమంలో మండలం ఎన్నికల ఇంచార్జి మెడికుర్తి హరి ఆధ్వర్యంలో బిజెపి మండల కమిటీని ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన సత్య సాయి జిల్లా బిజెపిఅధ్యక్షులు జిఎంశేఖర్, జిల్లాప్రధానకార్యదర్శి అమర్, జీ సుధాక ర్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే మండలంలో భారతీయ జనతాపార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులురంగప్ప, రవీందర్, పుట్టన్న, భోజరాజు, కాంతప్ప, మోరబాగల్ రమేష్, చిరంజీవి, తిరుమలేష్, జనార్దన్, తిమ్మప్ప, నందీశ్‌రత్నమ్మ, శాంతమ్మ, రంగమ్మ, దొడ్డక్క, సవిత, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

అనంతపురం రూరల్, మే 21 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం పూలకుంట గ్రామ సర్పంచ్ కాటప్పగారి కృష్ణారెడ్డి, ధనలక్ష్మి కుమారుడు అఖిల్ విక్రాంత్ రెడ్డి,తెజేశ్వనిల వివాహ వేడుకలు బళ్లారి రోడ్డు లోని ఎం వై ఆర్ కళ్యాణ మండపం లో బుధవారం నిర్వహించగా ఈ వివాహ కార్యక్రమానికి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం, మండల, స్థానిక,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిధున్‌రెడ్డిని పెళ్లికి ఆహ్వానించిన బోనగిరి కుటుంబ సభ్యులు



ఎంపీ మిథున్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మే 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అనంత జిల్లా సమన్వయకర్తల సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆయనను నగరంలోని అలెగ్జాండర్ హోటల్లో బోనగిరి కుటుంబ సభ్యులైన రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉష, కట్ట కింద పల్లి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుడు మహానంద రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి అనంతరం మా సోదరుడైన బోనగిరి శ్యామల చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు చైతన్య కుమార్ రెడ్డి, సోదరి కుమార్తె కావ్య వివాహానికి విచ్చేయాలని ఆయనకు వివాహ పత్రిక అందజేసి ఆహ్వానించారు.

## మిథున్‌రెడ్డికి స్వాగతం పలికిన వైసీపీ నాయకులు



ఎంపీ మిథున్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైసీపీ నాయకులు

అనంతపురం రూరల్, మే 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అనంత జిల్లా సమన్వయకర్తల సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆయనను నగరంలోని అలెగ్జాండర్ హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం పలికిన భూమిరెడ్డి మహానంది రెడ్డి , బీసీ నాయకుడు ధనుంజయ యాదవ్ ,కుంటిమద్ది రమేష్ ,రామగిరి జెడ్పీటీసీ గోసే నాగార్జున,కుంటిమద్ది సర్పంచ్ నరేంద్ర,ప్రసన్నాయపల్లి, సర్పంచ శశికళ భాస్కర్,బండమీదపల్లి సర్పంచ్ పక్కీరప్ప,మాజీ కురువ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజినేయులు ఉప సర్పంచ్ జోగి నాగార్జున, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు న్యాయ సేవా సదన్ సేవలు ఉపయోగించుకోవాలి: జిల్లా జడ్జి రాజశేఖర్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జ్ రాజశేఖర్

అనంతపురం రూరల్, మే 21 ప్రభాతవార్త

జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు న్యాయ సేవా సదన్ సేవలు ఎంతో ఉపయోగపడతాయని ఆ సేవలను ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలి ఉపయోగించుకోవాలని జిల్లా జడ్జ్ రాజశేఖర్ తెలిపారు. అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం జిల్లా న్యాయ సేవా సదన్ జడ్జి రాజశేఖర్ ఉపాధి హామీ కూలీలకు న్యాయ సేవ సదన్ అందిస్తున్న సేవలపై అవగాహన సదస్సు నివసించి వారికి న్యాయ సేవా సదన్ గురించి వివరించారు.అలాగే ఉపాధి హామీ కూలీలాకు ఉన్న హక్కులు,బాధ్యతల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి దివాకర్,అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లావణ్య, మండల పరిషత్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఉపాధి హామీ ఎపిఒ నాంచారమ్మ, డిప్యూటీ తాసిల్దార్, మరియు ఉపాధి హామీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మినీ మహానాడుకు తరలిరండి



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్, మే 21 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో నిర్వహించే మినీ మహానాడు కు ఆరు మండలాలలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, యాదవ సాధికార సమితి అధ్యక్షులు బిల్లా నాగరాజు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పూత్తా ఎర్రి స్వామి తెలిపారు. బుధవారం సిండికేట్ నగర్ లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం కళ్యాణ మండపం వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ మహానాడు వేదికగా గత రెండేళ్లుగా జరిగిన పరిణామాలు, పార్టీ అధికారంలోకి వచ్చిన తీరు కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు వంటి అంశాల గురించి చర్చించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు, కండువా ధరించి ఈ కార్యక్రమానికి హాజరవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట్ రాముడు, వీరేష్, వెంకట తదితరులు పాల్గొన్నారు.

05ATP21_05ATP21.qxd 22-05-2025 AM 12:10 Page 1



## ఎంపీడీవో ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం



యోగ శిక్షణలో పాల్గొన్న మండల అధికారులు

నల్లచెరువు మే 21 ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి రఘునాథ్ గుప్త ఆధ్వరంలో మండల అధికారులతో కలిసి యోగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘునాథ గుప్తా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ చేయడంతో ఆరోగ్య కరమైన శారీరక శక్తి మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతిరోజు యోగా చేయడం వలన మనిషిలో అనేక లాభాలు కలుగుతాయని ప్రతి రోజు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటారని మనిషి అనారోగ్య బారిన పడకుండా అవయవాలు కదలికలు బాగా పనిచేస్తాయని ప్రతి ఒక్కరూ యోగ ఆసనాలు చేయాలని తెలిపారు. యోగ శిక్షణ లో ఇ ఓఆర్డి శకుంతల, ఏవో రామకృష్ణ ఎపిఓ మంజునాథ. పంచాయతీ సెక్రటరీ లు నరేష్, గంగాధర్, టి ఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం పై శిక్షణ కార్యక్రమం




కిషోర్ బాలికలకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ జయంతి

నల్లచెరువు మే 21 ప్రభాత వార్త. మండల పరిధిలోని బుధవారం రమణప్ప గారి పల్లి లో మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. .. ఈ సందర్భంగా సిడిపిఓ జయంతి మాట్లాడుతూ గ్రామాలలో యుక్త వయసు కలిగిన బాలికల కొరకు మహిళ అభివృద్ధి సంక్షేమ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశామని అదేవిధంగా బాల్య వివాహ విముక్తి పై ప్రతిజ్ఞ చేయించారు స్టేట్ రిసోర్స్ సభ్యులు కు పౌష్టికాహారం ఆరోగ్యం పరిశుభ్రత రూతు స్రావం బాల్య వివాహాలు బాలికల పై జరుగుతున్న లైంగిక దాడుల్లో అరికట్టాలని తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు

## ప్రతిరోజు 2 వేల మందికి సర్వజన ఆసుపత్రిలో చికిత్సలు అందుతున్నాయి

### - ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి చికిత్సలు అందుతున్నాయి - జెడ్‌పి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం కలెక్టరేట్, మే 21 ప్రభాతవార్త

అనంతపురం సర్వజన ఆసుపత్రిలో ప్రతిరోజు 2వేల మందికి పైగా ఓపి సేవలు అందుతున్నాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, ఎంఎస్ రాజులతో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు గురించి ఒక జెడ్‌పిటిసి ప్రస్తావించగా దీనిపై దగ్గుపాటి సమాధానం ఇచ్చారు. 560 పడకలుగా వున్న ఈ ఆసుపత్రిలో 12 వందల మంది ఇన్ పేషెంట్లు వున్నారని తెలిపారు. రోజుకు 2 వేలకు తక్కువ కాకుండా ఓపిలు చూడడం జరుగుతోందని, తాము ఆసుపత్రిలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని, గత నాలుగైదు నెలల నుండి ఆసుపత్రి గాడిలో పడిందన్నారు. జిజిహెచ్‌కు వచ్చిన ప్రతి రోగికి తగిన చికిత్స అందించి పంపిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు.

## మినీ మహానాడుకు తరలివెళ్లిన తెలుగుతమ్ముళ్లు



మినీ మహానాడుకు తరలివెళుతున్న టిడిపి నాయకులు

పుట్లూరు. మే 21 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలంలోని మార్తాడు గ్రామ సమీపంలోని టి కన్వన్షెన్స్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమానికి పుట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దాదాపు 100 వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజమే దేవాల యం, ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాటిస్తున్నారని వారు పేర్కొన్నారు. మినీ మహానాడుకు తరలివెళ్లిన వారిలో నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి, ఎల్.కె.చెన్నారెడ్డి, సర్పంచు శివరామయ్య, బాలరం గయ్య, సుదర్శన్‌నాయుడు, సుబ్బారెడ్డి, రవికుమార్‌రెడ్డి, విజయ్ కుమార్‌రె డ్డి, రామచంద్రనాయుడు, రామానాయుడు, రంగయ్య, రామ మునిరెడ్డి, సత్యంరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శివశంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, గోవర్ధన్‌రాజు, ప్రసాద్‌నాయుడు, తదితరులు వున్నారు.

## చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 21 ప్రభాతవార్త

చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో చెరువుల పునరుద్ధరణ, నవీకరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వున్న చెరువులు బలోపేతానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని, ఇందులో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన 411 చెరువులు, అనంతపురం జిల్లాకు సంబంధించి 96 చెరువులను పూర్వస్థితికి తీసుకురావడంలో భాగంగా ఈ ప్రక్రియ చేపట్టడం జరుగుతోందని, ఇందుకు జిల్లాలో చెరువులను గుర్తించి తగిన ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీకి పంపించాలన్నారు. ఇప్పటికే 29 చెరువులను గుర్తించడం జరగగా, మిగిలిన చెరువులను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పండమేరు పైభాగాన, మరువవంక, నడిమివంక పైభాగాన వున్న చెరువులను కూడా ఇందులో ఎంపిక చేసి ఆయా చెరువులను కూడా బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీం బాష, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సురేష్, మైనర్ ఇరిగేషన్ ఈఈ రాము, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు అధికారి స్వరూప కళ్యాణ్, కేంద్రీయ జల సంఘం ఏడి సిహెచ్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ



పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, మే 21 ప్రభాతవార్త

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతపురం ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి వైబిపి టిఏ ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం రెవిన్యూ అధికారులతో కలిసి విజిలెన్స్ అధికారులు అనంతపురము జిల్లా, రాప్తాడు మండలం గొల్లపల్లి గ్రామ సమీపంలోని ఎన్‌హెచ్ 44 జాతీయ రహదారి వద్ద వాహనాల తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో బంగారుపేట, కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా రవాణా అవుతున్న 65 క్వింటాళ్ల (140 బస్తాలు) పిడిఎస్ బియ్యంతో అశోక్ లైలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని చర్యల నిమిత్తం సిఎస్‌డిటి జ్యోతి సమక్షంలో రాప్తాడు మండల కార్యాలయంలో స్వాధీనం చేశారు. నిందితులు గార్లదిన్నె మండలానికి చెందిన భూపాలం శ్రీనివాసులు (బియ్యం యజమాని, డ్రైవర్), వాహన యజమాని భూపాలం విష్ణువంశీలపై రాప్తాడు పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సిఐ సీఐ ఎస్.జమాల్‌బాష, ఏఈఈఎల్ రవీంద్రనాథ్, సిఎస్‌డిటి సి. జ్యోతి, రాప్తాడు మండలం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన డీలర్లు



సిఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న అమడగూరు మండల డీలర్లు

అమడగూరు, మే 21 ప్రభాతవార్త

అమడగూరు మండల డీలర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా అమడుగురు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు కుంచె గోపాల్, మండల డీలర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ రేషన్ యాప్ రద్దుపరిచి కేవలం రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ చేసే విధానాన్ని అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరమన్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డీలర్లు రాజారెడ్డి, ఈశ్వరయ్య, రంగారెడ్డి, చంద్రశేఖర్, పెద్దక భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తుమిల్‌రెడ్డి, ఖాదర్‌బాష, అంజి, రమణ, శంకర్‌నాయుడు, ప్రసాద్, రెడ్డప్ప, రంగరాజు, నంజిరెడ్డి, ఆదినారాయణ, బాలకృష్ణ, మురళినాయక్, శ్రీనివాసులు, అబ్దుల్‌రవూఫ్, తదితర మండల డీలర్లు పాల్గొన్నారు.

## యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

### - యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 21 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు కూడా జిల్లా కలెక్టర్‌తో పాటు యోగాసనాలు చేశారు. యోగామాస్టర్‌లు గురురాజారావు, కృష్ణవేణిలు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా మంత్ బుధవారం నుండి మొదలైం దన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్‌ను నెల రోజుల పాటు యోగా మంత్‌గా నిర్వహించడం జరుగుతోంద న్నారు. ఈ నేపథ్యంలో ఒక యాప్‌ను కూడా ప్రారంభిం చడం జరిగిందని, ఆ యాప్ లో అందరూ రిజిస్టర్ కూడా కావచ్చన్నారు. నేటి నుండి జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం, అందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ రామకుమార్, జెడ్‌పి సిఇఒ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్‌బాష, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, డివిఇఒ వెంకట రమణనాయక్, సమగ్ర శిక్ష ఎపి సి శైలజ, డిటిడబ్ల్యుఓ రామా ంజనేయులు, డిఎండ బ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, ఐ అండ్ పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వా మిశెట్టి, జిల్లా టూరి జం అధికారి జయకుమార్‌బాబు, డిఎస్‌డిఓ ఉదయ్‌భాస్కర్, ఆయుష్ డాక్ట ర్లు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## వలిమ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మే 21 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పు ట్లూరు రోడ్డులో వున్న ఫం క్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన వలిమ వేడకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవ రులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.



వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

## సజ్జలదిన్నె గ్రామంలో విస్తృతంగా తనిఖీలు



ఇంటిలో తనిఖీలు నిర్వహిస్తున్న సిఐ, సిబ్బంది

తాడిపత్రిటౌన్, మే 21 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం సజ్జల దిన్నె గ్రామంలోని రౌడీషీటర్ల ఇళ్లలో బుధవారం తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రౌడీషీటర్లను ఉద్దేశించి సిఐ మా ట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్ర తలకు విఘాతం కలిగించకుండా గొడవలకు దూరంగా వుండాలని సూచిం చారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. అనంతరం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నులపండువగా శ్రీసీతారాముల కళ్యాణం



ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిం చిన దృశ్యం

యల్లనూరు, మే 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆల యంలో జరుగుతున్న శ్రీహనుమజ్జయంతి మహాసంప్రోక్షణ కుంభా భిషేకము మహోత్సవాల్లో ఘనంగా బుధవారం శ్రీసీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నప్రాతఃకాలవూజ, మహాన్యాస పారాయణము, పుణ్యనదీజల సుగంధద్రవ్య పంచామృత సహిత శతరుద్రాభిషేకం, రుద్రహోమం ఘనంగా నిర్వహి ంచారు. సాయంత్రం ప్రదోషకాలపూజ, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, నంద్యాల మణికంఠశర్మచే హనుమద్ వైభవం ప్రవచనము, దీక్షా హోమము, నవగ్రహ ఆయుష్య మృత్యుంజయ



శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించిన దృశ్యం

హోమం, ముత్యాల పగడాల తలంబ్రాలతో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్స వాల్లో భాగంగా గురువారం ప్రాతఃకాలపూజ, స్వామివారికి అభిషేకాలు, పట్టువస్త్ర సహిత విశేష అలంకరణ, శ్రీహనుమద్ హోమము, మహాపూ ర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాసంప్రోక్షణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియచేశారు.

## చిన్నవడుగూరులో నాకాబంది



ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్న ఎస్ఐ, సిబ్బంది

పెద్దవడుగూరు, మే 21 ప్రభాతవార్త

మండలంలోని చిన్నవడు గూరు గ్రామంలో బుధవారం ఎస్ఐ ఆంజనేయులు సిబ్బంది తో కలిసి నాకాబంది నిర్వహి ంచారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్ల ఇళ్లను తనిఖీ చేసి వారు ఎటువంటి గొడవలకు పాల్పడరాదని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామంలో గ్రామసభ నిర్వహించాము. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో గొడవలు పడితే కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై 9440796826కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలియచేశారు.

## 25న మెగా రక్తదాన శిబిరం

తాడిపత్రిటౌన్, మే 21 ప్రభాతవార్త

ఈ నెల 25వతేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు తాడిపత్రి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో రక్తం కొరత నివారణకై మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. కావునా ఈ రక్తదాన శిబిరంలో వివిధ స్వచ్ఛంధ సంస్థలు, రక్తదాతలు విరివిగా పాల్గొని ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలని రక్తదాతల సంఘం తాడిపత్రి నియోజక వర్గం సభ్యులు కోరారు. రక్తదాతలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చేతుల మీ దుగా ప్రశంసా పత్రాలను అందచేయడం జరుగుతుందని వారు తెలియచేశారు.

## ప్రభుత్వ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి - హౌసింగ్ డిఇ



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న హౌసింగ్ డిఇ

యాడికి, మే 21 ప్రభాతవార్త

మండల కేంద్రం చందన రోడ్డులోని ప్రభుత్వ లేఅవు ట్‌ను బుధవారం హౌసింగ్ డిఇ షాషావలి పరిశీలించారు. ఈ సందర్భంగా లేఅవుట్‌లో నిర్మాణంలో వున్న ఇళ్లను పరిశీలించి అనంతరం లబ్ధిదారు లతో సమావేశమై త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్ కార్యాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమ ంలో హౌసింగ్ ఏఇ లోకేష్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్‌రఫీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాగజ్యోతి, ఫెమినా, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరాఘవేంద్రస్వామి విగ్రహప్రతిష్ఠ వార్షికోత్సవం



శ్రీరాఘవేంద్రస్వామిని అలంకరించిన దృశ్యం

యాడికి, మే 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీరాఘ వేంద్రస్వామి విగ్రహప్రతిష్ఠ మూడవ వార్షికోత్సవాన్ని పుర స్కరించుకుని బుధవారం అర్చకులు స్వామివారికి ప్రత్యే కనపూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సుప్రభాత సేవ, పంచామృతాభిషేకము, మహా మంగళ హారతి, సాయంత్రం 6 గంటలకు భజన కార్యక్రమం, అనంతరం నిర్వహి ంచిన పల్లకి సేవలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. హాజరైన వారికి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను శ్రీరాఘవేంద్రస్వామి కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

## నేడు ఎంవైఆర్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా మహానాడు

అనంతపురం కలెక్టరేట్, మే 21 ప్రభాతవార్త

నగరంలోని ఎంవైఆర్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం అనంతపురం జిల్లా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, జిల్లా టిడిపి నాయకులతో కలిసి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ కోరారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



